

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891 - 2844000

జూలై - 2019

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy

సంపుటి : 1 | సంచిక : 1 | పేజీలు : 4


## ఏయూ వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, జూలై : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ఆచార్యులు డాక్టర్ పి.వి.జి.డి.ప్రసాద రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. మంగళవారం ఉదయం జిఓఆర్‌టి నెం 95తో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జె.ఎస్.వి ప్రసాద్ పేరుతో ఉత్తర్వులు వెలువడ్డాయి.**

### ఆచార్య ప్రసాద రెడ్డి...

ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆచార్యునిగా, పరిపాలనా దక్షునిగా, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణుడిగా సుపరిచితులు. ఆయన ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 1987లో పదవీ బాధ్యతలను చేపట్టి సీనియర్ ప్రొఫెసర్‌గా నేడు సేవలు అందిస్తున్నారు. గతంలో ఆచార్య ప్రసాద రెడ్డి 2008-2011 వరకు రిజిస్ట్రార్‌గా, 2011-2012 వరకు వర్సిటీ రెక్టార్‌గా, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా, వర్సిటీలో పలు పరిపాలనా పరమైన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు.

### స్ఫూర్తిదాయక ఆచార్యులు....

ఆచార్య ప్రసాదరెడ్డి వేలాది మంది విద్యార్ధులను మలచిన స్ఫూర్తిదాయక ఆచార్యునిగా పేరుగాంచారు. ఆయన 32 సంవత్సరాలుగా బోధన వృత్తిలో

41 మంది డాక్టరేట్‌లు అందుకున్నారు. ఆయన 180కిపైగా పరిశోధన పత్రాలను జాతీ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు. వీటికి పలు అవార్డులు సైతం రావడం జరిగింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సైన్స్ వివిధ రంగాలలో అత్యంత ప్రముఖ పరిశోధకుల్లో ఆయన ప్రతిభావంతులు.

### ఉత్తమ ఆచార్యులు,

ఆచార్య ప్రసాద రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 2011 సంవత్సరలో ఉత్తమ ఆచార్యునిగా అవార్డును స్వీకరించారు. ఆచార్య ప్రసాదరెడ్డి బోధన, పరిశోధన రంగాలతో పాటు పరిపాలనా రంగంలో సైతం తనదైన సమర్ధతను ఆయన చాటుకున్నారు. వర్సిటీ రిజిస్ట్రార్, రెక్టార్‌గా పదవులను పూర్తిచేసిన అనంతరం, విభాగాధిపతిగా కొనసాగడం ఆయన ప్రత్యేకత. నిత్యం బోధన చేస్తూ విద్యార్థులకు మార్గదర్శకం చేస్తూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ఆచార్యులు పి.వి.జి.డి ప్రసాదరెడ్డి శుక్రవారం మద్యాహ్నం 1.20 గంటలకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా అదనపు బాధ్యతలను చేపట్టనున్నారు. ఆచార్య ప్రసాద రెడ్డికి ఏయూ బాధ్యతలు అప్పగిస్తూ రెండు రోజుల క్రితం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. అధికారికంగా ఆచార్య ప్రసాదరెడ్డి నేడు పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో ఆయన వర్సిటీ రిజిస్ట్రార్‌గా, రెక్టార్‌గా సమర్ధవంతమైన సేవలను అందించారు. ఆచార్య ప్రసాదరెడ్డిని గురువారం పలువురు నగరవాసులు అభినందించారు. ప్రోస్పెక్టా టెక్నాలజీజ్ సిఈఓ పంతుల సుధాకర్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ తోటనగేష్,

2 పేజీ లో



## విశ్వవిద్యాలయాలు ప్రగతికి వేదిక కావాలి

## గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్



**ఏయూ న్యూస్, జూలై :** సమ్మిళిత ప్రగతికి విశ్వవిద్యాలయాలు వేదికలుగా నిలవాలని రాష్ట్ర గవర్నర్, ఆంధ్రవిశ్వవిద్యాలయ చాన్సలర్ బిశ్వ భూషన్ హరి చందన్ అన్నారు. గురువారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అవసరమైన సూచనలు, ఆలోచనలను విశ్వవిద్యాలయాల నుంచి రావాలన్నారు. సమాజ గతిని మార్చి, ఉన్నత విద్యను అందించే కేంద్రాలుగా వర్సిటీలు నివాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రపంచీకరణ సమాజంలో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయని, సమాజ ఆర్ధిక, సామాజిక ప్రగతికి సృజనాత్మకత, విజ్ఞానం ఎంతో అవసరమన్నారు. సాంకేతికత అభివృద్ధిని మనకు చేరువ చేసిందని, సంస్కృతి జీవనంలో ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. సృజనాత్మక ఆలోచనలతో పనిచేయడం విద్యార్థులకు ఎంతో ప్రధానమన్నారు. ఆచార్యులు తమ జ్ఞానాన్ని విద్యార్థుల్లో పంపాలని, దీనిని స్వీకరించి విలువలో విద్యార్థులు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అట్టడుగు వర్గాలకు విద్యాను చేరువ చేయడానికి డిజిటల్ విద్య విధానం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. భారతీయ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరికీ విద్యను చేరువ చేస్తోందన్నారు. విద్యా సంస్కరణలను తీసుకురావడం వలన సామాజిక మార్పులకు విశ్వవిద్యాలయాలను నాంది పలకాలన్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో పరిశోధనలను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందించడం జరుగుతోందన్నారు. తద్వారా మేకిన్ ఇండియా సాకారం అవుతుందన్నారు. నాణ్యమైన విద్యను అందించే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం తన ప్రస్థానాన్ని భవిష్యత్తులో సైతం కొనసాగిస్తుందనే నమ్మకం తనకుందన్నారు. 93 సంవత్సరాల తన ప్రయాణంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎన్నో నూతన కోర్సులను, విభాగాలను అందించి విలువైన మానవ వనరులను తీర్చిదిద్దిందన్నారు. గవర్నర్ ముందుగా ఏయూ పరిపాలనా భవనం వద్దకు చేరుకున్నారు. ఆయనను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లు స్వాగతం పలికారు. వర్సిటీ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ గవర్నర్‌ను సాదరంగా వర్సిటీకి ఆహ్వానించారు. అనంతరం ఏయూ వైద్య శాలకు చేరుకుని ఏయూతో సంయుక్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన విద్యార్థులతో ముచ్చటించారు. రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాలలోని ఏపిఎస్ఎస్‌డిసి, ఏయూ-సీమెన్స్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందించే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. వైవిఎస్ మూర్తి ఆడిటోరియం ఎదురుగా మొక్కలు నాటారు. అనంతరం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులనుఉద్దేశించి .



## 1వ పేజీ తరువాయి

. కార్పొరేటర్లు కంపా హనోక్, మెల్లి అప్పల రాజు, రమణి, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, కోలా గురువులు, చొక్కాకుల వెంకట రావు, రవిరాజు తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. మాజీ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ సమక్షంలో వర్సిటీ వీసీగా ఆచార్య ప్రసాద రెడ్డి 1.20 గంటలకు పదవీ బాధ్యతలను చేపట్టారు. తనను తీర్చిదిద్దిన అక్క డాక్టర్ పి.ఏ.ఎల్ రజని పక్కనే ఉండి తన సోదరునికి శుభాకాంక్షలు అందించారు. అనంతరం వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య టి.బైరాగి రెడ్డిలు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. డిఎస్ఎన్ఎల్‌యూ మాజీ వీసీ ఆచార్య వై.సత్యనారాయణ, వర్సిటీ ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, రమణ మూర్తి, ఎస్.సుమిత్ర, టి.వినోద రావు, అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, సెనేట్ సభ్యులు కుమార్ రాజ, పాలక మండలి పూర్వ సభ్యులు సురేష్ చిట్టినేని తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ తనకు అవకాశం అందించిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి గారికి, విజయసాయి రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

విరాజిల్లుతూ,ఉత్తరాంధ్రకు వర్సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారన్నారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ప్రతీ విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం తమ



లక్ష్యమన్నారు. విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు అందించడం, క్యాంపస్‌లో ఉద్యోగాలుకల్పించే దిశగా పనిచేయడం జరుగుతుందన్నారు. వర్సిటీలో సేవా కేంద్రం ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి వెంటనే కృషిచేస్తామన్నారు జాతీయ విద్యా సంస్థలు అనుసరిస్తున్న అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తామన్నారు.

రానున్న 10 సంవత్సరాలలో వర్సిటీలో చేసే అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికను త్వరలో తెలియజేస్తానన్నారు. తాను మాజీ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ, ఐఏఎస్ అధికారి ఎం.జి గోపాల్, దగ్గర నుంచి తాను



ఎంతో నేర్చుకున్నానన్నారు. వర్సిటీలో ప్రతీ విభాగంపైన తనకు అవగాహన ఉందన్నారు. 32 సంవత్సరాల తన అధ్యాపక ప్రయాణంలో తనకు మంచి మిత్రులు తన విద్యార్థులేనన్నారు. విద్యార్థిగా వచ్చి వారి మధ్యనే నేను ఎదిగానని తెలిపారు. వర్సిటీలో ప్రతీ విద్యార్థికి తన పిల్లల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి బాధ్యతను ఏయూ తీసుకుంటుందని, దీనికి మీడియా సహకారం సైతం ఎంతో అవసరమన్నారు. ఉత్తరాంధ్రలో ప్రతీ సమస్యపై వర్సిటీ పరంగా పరిష్కారాలను సూచిస్తామన్నారు. సామాజిక అభివృద్ధికి ఏయూ కేంద్రంగా నిలుస్తుందన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్యలు, విశాఖలోకాలుష్యం వంటి అంశాలపైతాము పనిచేస్తామన్నారు. ఇప్పటికే వర్సిటీలో బోధన ఖాళీల భర్తీకి అనుమతులు లభించాయన్నారు. వర్సిటీలో ఉన్న సమస్య ఆచార్యుల కొ రత కాదన్నారు. ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాలయాలు తమ కంటే



తక్కువ మంది బోధన సిబ్బందితో నిర్వహించడం జరుగుతోందన్నారు. దీనికంటే పెద్ద సమస్య నిధుల కొరతన్నారు. తమ వర్సిటీకి రావలసిన నిధులు పసుపు కుంకుమ ఎరుతో తరలిపోయాయని వీటిని వెనక్కి తెచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. పేద విద్యార్థులకు ఏయూ అండగా నిలుస్తుందన్నారు. వర్సిటీలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఆచార్య ప్రసాదరెడ్డి వద్ద పరిశోధన మార్గదర్శకం పొంది డాక్టరేట్‌లు సాధించిన విద్యార్థులు, వర్సిటీ ఉద్యోగులు, ఆచార్యులు, పరిశోధకులు, పెద్దసంఖ్యలో హాజరై శుభాకాంక్షలు అందజేశారు.












## 1వ పేజీ తరువాయి

విద్యా శాఖ మంత్రి ఆదిమూలకు సురేష్ మాట్లాడుతూ విద్యా రంగం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశమన్నారు. తాను నేడు విద్యాశాఖ మంత్రిగా ఏయూకు రావడం ఆనందాన్ని ఇచ్చిందని, విద్యార్థిగా ఇక్కడకు వచ్చిఉంటే తాను మరింత నందించేవాడినన్నారు. విభిన్న శాస్త్ర



అంశాలను అభ్యశించే విద్యార్థులు ఇక్కడ ఉండటం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. విద్యావ్యవస్థకు మూల కేంద్రంగా విద్యార్థులు నిలుస్తారన్నారు. నాణ్యమైన, పరిశ్రమకు అవసరమైన, ఉపాధిని అందించే విద్యను అందించడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. దీనిలో భాగంగా విద్యకు అత్యధికంగా 15.7 శాతం బడ్జెట్ కేటాయింపులు జరిపామన్నారు. విశ్వవిద్యాలయాలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని, సాంకేతిక విద్యకు కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలను నిలుపుతామన్నారు. ప్రభుత్వ విద్యకు, ప్రభుత్వ విద్యాసంస్థలను



ప్రోత్సహించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోం దన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా విశాఖ నగరాన్ని సందర్శించడం, ప్రధానంగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు.

దేశాన్ని నిర్మించే శక్తి విద్యా రంగానికి ఉందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎన్నో నూతన విశ్వవిద్యాలయాల ఆవిర్భావానికి మాతృకగా నిలచిందన్నారు. ఏయూ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ స్థానాలలో నిలచారన్నారు. గవర్నర్ పర్యటన ఆచార్యులకు, విద్యార్థులకు నూతన స్ఫూర్తిని నింపుతుందన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్‌కు అర్హత సాధించిన మూడు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా, రూసా నిధులను సాధించిన పది విశ్వవిద్యాలయాలో ఒకటిగా ఏయూ నిలచిందన్నారు. బోధన, పరిశోధన ప్రధాన అంశాలుగా, ప్రపంచ స్థాని నిపుణులుగా యువతను తీర్చిదిద్దడం వర్సిటీ ప్రధాన లక్ష్మమన్నారు. పరిశ్రమ, సమాజాన్ని అనుసంధానం చేస్తూ, అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించడం జరుగుతోందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. పారదర్శకత, జవాబుదారీతనంతో నిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్, జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తాం

## సమస్యల రహితంగా తీర్చిదిద్దుతాను — వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, జూలై ,** విశ్వవిద్యాలయంలో క్రమశిక్షణతో కూడిన సరైన విద్యను ప్రతీ విద్యార్థికి అందించాలని ఆశిస్తున్నానని,ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. వర్సిటీ వీసీగా అదనపు బాధ్యతలు చేపట్టిన తన మాతృవిభాగం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగానికి విచ్చేసిన ఆయనకు విద్యార్థులు, ఉద్యోగులు, ఆచార్యులు ఘన స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో అయన అభిమానులు, విద్యార్థులు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు పుష్పగుచ్ఛం అందజేసి ఆచార్య ప్రసాదరెడ్డిని అభినందించి, స్వాగతించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షించిన విధంగా దేశంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా ఏయూను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. తనకు ప్రతీ విద్యార్థి ప్రత్యేకమేనన్నారు.

విశ్వవిద్యాలయాలు కేవలం విద్యార్థులకోసమే ఉన్నాయన్నారు. విద్యార్థికి ఎటువంటి కష్టం, నష్టం కలగకుండా క్యాంపస్‌లో అత్యుత్తమ విద్యను పొంది, ఇక్కడే ఉద్యోగం సాధించి, వారి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి పేరు తెచ్చే విధంగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తామన్నారు. ఈ ప్రక్రియలో కొన్ని కఠిన నిర్ణయాలు సైతం తీసుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు.

విశ్వవిద్యాలయం కేవలం ఒక వ్యక్తితో నడవదని, ఆచార్యులు, విద్యార్థులు, ఉద్యోగులు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనితో పాటు పరిశ్రమలతో సమన్వయం చేస్తూ ముందుకు నడవాల్సిన అవసరత ఉందన్నారు. పరిశ్రమలను భాగస్వామ్యం చేస్తూ, వర్సిటీ ఆచార్యులను సమాయత్తం విద్యార్థికి అవసరమైన పూర్తిస్థాయి సమగ్ర బోధన అందిస్తామన్నారు. అవసరమైతే అదనపు బోధన సిబ్బందికోసం ముఖ్యమంత్రిని కోరడం జరుగుతుందన్నారు.

ఉత్తరాంధ్రలోను, ఏపీలో ఉన్న తల్లిదండ్రులు ప్రైవేటు విశ్వవిద్యాలయాలు వైపు నడవకుండా వారికి పూర్తి భరోసాను ఏయూ కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు ఎదురైన ఎటువంటి సమస్యనైనా 24 గంటల్లో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా వెంటనే పరిష్కారం చూపుతానన్నారు. తమ విభాగంలో 1500 మందికిపైగా విద్యార్థులు ఉన్నారని ఇక్కడ ఇదే విధానం అమలు చేసి విభాగాన్ని పూర్తిస్థాయిలో సమస్యల రహితంగా తీర్చిదిద్దామన్నారు. నేడు విశ్వవిద్యాలయంలో ఇదే నమూనాను అమలు చేయడం జరుగుతుందన్నారు.వర్సిటీ కేవలం విద్యను అందించడానికి ఉద్దేశించబడిందని, ఇక్కడ రాజకీయాలకు ఆస్కారం లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా విశ్వవిద్యాలయం నడుస్తుందని స్పష్టం చేశారు. దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి మినహా ఇతర రాజకీయ నేతలు, ప్రాధాన్యతలను వర్సిటీలో దర్శనమివ్వవన్నారు.రాజకీయాలకు అతీతంగా ఉన్నత వ్యక్తితవంతో విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర యువతకు మంచి ప్రగతి, అభివృద్ధికావాలని ఆశించానన్నారు. భవిష్యత్తులో ఒబామా వంటి నాయకత్వాన్ని అందించే వ్యక్తిగా వై.ఎస్ జగన్ మోహన రెడ్డి తనకు కనిపించారని, ఆయనతో తన ప్రయాణాన్ని 2009 నుంచి కొనసాగించానన్నారు. నాపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి పెద్ద బాధ్యతను పెట్టారు.ఆయన ఆశయాన్ని తప్పనిసరిగా నెరవేరుస్తాని వెల్లడించారు.

వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.బైరాగి రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, మీడియా రిలేషన్స్ డీన్ ఆచార్య పి.బాబి వర్ధన్, అసోసియేట్ డీన్ ఆచార్య చల్లా రామక్రిష్ణ, అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.వెంకట రావు పెద్దసంఖ్యలో ఆచార్యులు, పాల్గొన్నారు.

# ప్రజాభాగస్వామ్యంతో మార్పు సాధ్యం





## డిజిపి గౌతం సవాంగ్

**ఏయూ న్యూస్, జూలై :** ప్రజా భాగస్వామ్యంతో మార్పును తీసుకు రావడానికి పోలీసు శాఖ పనిచేస్తోందని రాష్ట్ర డిజిపి గౌతం సవాంగ్ అన్నారు.ఏయూ పాలకమండలి సమావేశం లో ఆయన వర్సిటి వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో ప్రిన్సిపాల్స్‌తో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా డిజిపి గౌతం సవాంగ్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం రాష్ట్రంలో నూతన మార్పులు తీసుకురావడానికి పరివర్తనను కల్పించే దిశగా కృషి చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం, మహిళలు రక్షణ ప్రధానంగా సేవలను విస్తరించడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ అందిస్తున్నా సేవలకు సహాకారం అందించడానికి వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చూపిన ప్రోత్సాహం ఎంతో అభినందనీయమన్నారు. ఇన్ఫర్మేషనల్ టెక్నాలజీ సాంకేతికతలను ఉపయుక్తంగా నిలుపుకుంటూ వర్చువల్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేయడాలని వీసీ ప్రసాదరెడ్డి చేసిన ప్రతిపాదన తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. ఈ ఆలోచనలతో తక్కువ ఖర్చుతో పోలీసుల సేవలు ప(జలకు చేరువ అవుతాయన్నారు.ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ సామాజిక సమస్యలపై విశ్వవిద్యాలయం పనిచేస్తుందన్నారు. ప్రజల కోసం పనిచేస్తామన్నారు. ప్రభుత్వానికి బాసటగా పనిచేస్తామన్నారు. సమస్యలకు అవసరమైన పరిష్కారాలను అణ్వేషించే దిశగా వర్సిటి సేవలు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రంలో వర్సిటి అదికార్లు పాల్గొన్నారు.











# ఏయూ న్యాయకళాశాలకు సుప్రీం న్యాయమూర్తి

## జస్టిస్ లావు నాగేశ్వర రావు







**ఏయూ న్యూస్, జూలై,** ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయకళాశాలను సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వర రావు ఆగష్టు 4వ తేదీన సందర్శించనున్నారు. ఉదయం 10 గంటలకు న్యాయ కళాశాల రూమ్ నెం 28లో నిర్వహించే జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ధర్మనిధి ప్రసంగంలో ఆయన 'ఎనలార్జింగ్ లైఫ్ అండ్ లిబర్టీ- జ్యుడీషియల్ ఎక్స్‌పెరిమెంట్స్ అండ్ రిఫ్లక్షన్స్ ఆన్ కాన్స్టిట్యూషనల్ వేల్యూస్'అంశంపై ప్రసంగిస్తారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పి.సుధాకర్ రెడ్డి, రాజ్యసభ పూర్వ సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తదితరులు పాల్గొంటారు.

3న వెంకట రామన్ స్మారక ఉపన్యాసం....

ఏయూ న్యాయకళాశాలలో ఆగష్టు 3వ తేదీన ఆచార్య ఎస్.వెంకటరామన్ స్మారక ఉపన్యాసాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ 'రూల్ ఆఫ్ లా అండ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్' అంశంపై ప్రసంగిస్తారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పాల్గొంటారు. శనివారం ఉదయం 10.30 గంటలకు ఏయూ న్యాయ కళాశాల రూమ్ నెం 28లో ఈ కార్యక్రమం జరుగుతుంది





## నేటి నుంచి రీ వేల్యుయేషన్‌కు స్పెషల్ డ్రైవ్ నిర్వహణ
## శనివారం నాటికి ఫలితాలు సిద్ధం చేయాలి
## పరీక్షల విభాగంలో జవాబుదారీతనం పెంచాలి
## ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, జూలై, ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రీ వేల్యుయేషన్‌కు దరఖాస్తు చేసిన విద్యార్థుల ఫలితాలను అందించడానికి స్పెషల్ డ్రైవ్‌ను నేటి నుంచి నిర్వహించనున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం ఆయన ఏయూ పరీక్షల విభాగం అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు పర్యవేక్షణలో మూల్యాంకనం ప్రక్రియ చేయించడం జరుగుతుందని. ఇప్పటి వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు జవాబు పత్రాలను మంగళవారం ఉదయానికి సిద్దం చేయాలని సూచించారు. సజ్జెక్టుల వారీగా జవాబు పత్రాల సంఖ్యను తెలియజేస్తే వాటికి సంబంధించిన నిపుణులను ఆహ్వానించి మూల్యాకనం చేయడం జరుగుతుందన్నారు. శనివారం నాటికి పూర్తిస్థాయిలో మూల్యాంకనం ప్రక్రియ ముగియాల్సిఉందన్నారు. ప్రస్తుతం పరీక్షలు ముగిసిన 28 రోజుల్లోనే ఫలతాలను విడుదల చేయాలని సూచించారు. భవిష్యత్తులో పరీక్షలు ముగిసిన 14 రోజుల్లో ఫలితాలు అందించే దిశగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఆనందకరమైన వాతావరణంలో ఉదోగులు పనిచేయాలని సూచించారు. పరీక్షల విభాగంలో ఎటువంటి ఆలస్యం జరగరాదన్నారు. పరీక్షలు జరిగి ఇప్పటి వరకు ఫలితాలు వెల్లడించని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీటి ప్రగతిని తక్షణం కనుక్కోవాలని 72 గంటల్లో ఫలితాలను విడుదల చేయాలని సూచించారు. పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు మార్కులు తెలియజేయాలని పరీక్షల విభాగం అధికారులు కోరగా, దీనిపై వీసీ సానుకూలంగా స్పందించారు. విద్యార్థుల మార్కులు తప్పనిసరిగా చెప్పాలని, దీనికి సంబంధించిన అనుమతులు తాము మంజూరు చేస్తామన్నారు. తద్వారా పరీక్ష తప్పిన విద్యార్థులు రీ వేల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవడంపై స్పష్టత వస్తుందన్నారు. ఈ విధానం వలన రీ వేల్యుయేషన్‌కు వచ్చే దరఖాస్తుల సంఖ్య సైతం తగ్గుతుందన్నారు. సమావేశంలో అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, డీన్‌లు ఆచార్య శివప్రసాద్, జగన్నాథ రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం



ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్

ఏయూ న్యూస్, జూలై, ఆంధ్రవిశ్వవిద్యాలయం వైద్య కేంద్రాన్ని ఏయూ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లు సోమవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య కేంద్రాన్ని పరిశీలించి, చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న విద్యార్థి నీలాంబర్‌తో మాట్లాడారు. విద్యార్థి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించే దిశగా ఆరోగ్య కేంద్రం తన సేవలు అందించాలని అధికారులు సూచించారు. ఏయూ వైద్య కేంద్రం సిబ్బంది అందిస్తున్న చికిత్స విధానం గమనించారు. అనంతరం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎన్ మూర్తితో మాట్లాడుతూ. వైద్య కేంద్రం అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన అధికారులకు వివరించారు. నిత్యం వందలాది మంది విద్యార్థులకు కేంద్రం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. వైద్య కేంద్రం రెండో అంతస్థు నిర్మాణం జరిగితే పూర్తిస్థాయిల 24 గంటలు వైద్య సేవలు విద్యార్థులకు అందించడం సాధ్యపడుతుందని తెలిపారు. వైద్య కేంద్రంలో ఏర్పాటు అందుబాటులో ఉంచిన ఉపకరణాలను అధికారులకు చూపించారు.

## కేంద్రీయ గిరిజన వర్సిటీ ఇంచార్జి వీసీగా ఆచార్య ప్రసాద రెడ్డి
## ఏయూకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వం



**ఏయూ న్యూస్, జూలై, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంం ఇంచార్జి వీసీగా ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ఏయూకు పంపింది. విజయనగరంలో నెలకొల్పే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి ఏయూ ఉపకులపతి ఇంచార్జి వీసీగా వ్యవహరిస్తారు.**